శృంగార వీచి

# ఫస్ట్ నైట్

బి. రఘురామరాజు

**ఉదయమే శోభనం గదిలోంచి బయటికొస్తూన్న విమలను చూసి ముసిముసిగా నవ్వింది సావిత్రమ్మ-విమల అమ్మమ్మ. బదులుగా విమల కూడా నవ్వుతుందనుకున్న ఆమెకు నిరాశే ఎదురయింది.**

స్నానాదికాలు ముగించుకుని, టిఫిన్ చేశాక విమలను పట్టుబట్టి దగ్గరకు పిలిపించుకుంది సావిత్రమ్మ. "ఎరుపెక్కిన కళ్లు, గాట్లుపడిన చెక్కిళ్లు. విజయవంతమైన శోభనం రాత్రికి సాక్ష్యాధారాలు. ఇంకా ఏం కావాలి?" అంటూ వ్యాఖ్యానించి, "ఇక చెప్పవే తల్లీ, అసలు రాత్రి ఏం జరిగిందో!" అంది.

చిన్నగా దగ్గి, గొంతు సవరించుకుని, తలుపు గడియ గట్టిగా వేసొచ్చి అమ్మమ్మ భుజానికి తల ఆనించి చెప్పడం మొదలుపెట్టింది విమల.

✢ ✢ ✢

"మీరందరూ కలిసి నన్ను శోభనం గదిలోకి తోసి తలుపులు వేశారుగదా!" మొదలుపెట్టి అమ్మమ్మ వంక చూసింది విమల.

"అవును" అంది సావిత్రమ్మ అతిమామూలుగా.



"చిరుతపులిలా నా మీదకు ఆయన గభాల్న దూకలేదు. ఆవురావురుమని నా ముందు ఆకలి చేష్టలు ప్రదర్శించలేదు. ఎంతో హుందాగా, ప్రశాంతంగా అడుగులో అడుగు వేసుకుంటూ నా వెనుక వచ్చి నిలబడ్డాడు.

"వణికే నా చేతిలోంచి పాలగ్లాసు అందుకుని, ఒక గుక్కెడు రుచి చూసి, నాతో కూడా ఒక గుక్కెడు తాగించాడు పరవాలేదంటూ. తర్వాత సుకుమారమైన నా భుజాలు పట్టుకుని, నా సిగలో మల్లెల్ని మత్తుగా ఆఘ్రాణించి, నా మెడకు తగిలేలా వేడి నిశ్వాసం వదిలాడు.



"తాకీతాకనట్లు తన కొనవేళ్లతో నా చెక్కిళ్లను నిమిరాడు. చూపుడు వేలితో నా గడ్డాన్ని మృదువుగా పైకెత్తి నా నుదుటిమీదా, అరమోడ్పులైన నా కనుల మీదా పెదవులు ఆనించి నిశ్శబ్దంగా ముద్దు పెట్టుకున్నాడు.

"ఫ్యాను గాలికి ఎగిరిపడుతున్న నా నీలిముంగురుల్ని సుతారంగా చెవుల వెనక్కి తోశాడు. వెనుక నుంచి నా చుట్టూ తన రెండు చేతుల్నీ పోనిచ్చి అంచెలంచెలుగా కౌగిలి బిగించాడు. తర్వాత అదే రీతిలో కౌగిలి సడలిస్తూ అరచేతులతో నా నాజూకు పొట్టను మృదువుగా స్పృశించి, నా నాభి లోతును తన చూపుడువేలితో కొలవబోయాడు.

"వద్దని వారిద్దామనుకుని, ఏం మాయ ఆవరించిందో గాని మారు మాట్లాడలేకపోయాను. ఓ నిముషమాగి ఎంతో లాఘవంగా నాకు తెలియకుండానే నా జాకెట్ హుక్స్ తప్పించాడు. అదీ ఎంత నిదానంగా, నిశ్శబ్దంగా అనుకున్నావు-నాలుగు హుక్స్ తప్పించడానికి పది నిముషాల సమయం తీసుకున్నాడు మహానుభావుడు!

"తర్వాత తన గడ్డాన్ని నా కుడిభుజం మీద ఆనించి, నా చెవికి మాత్రం తగిలేలా సన్నగా గాలి వూదాడు. ఆ గాలిలో ఏం మంత్రం వేశాడోగాని నా ఒళ్లంతా ఒకటే గిలిగింతలు, పులకింతలు!

"ఆ పారవశ్యం నుంచి నేనింకా తేరుకోకముందే నా చెవిని తన మునిపంట చిక్కించుకుని, నొప్పి కాకుండా హాయి మాత్రం కలిగేలా కొరికాడు. తర్వాత నాలుకను బిగదీసి పాములా నా చెవిలోకి దూర్చటానికి ప్రయత్నించాడు.

"అమ్మమ్మా! నిజంగా నా నరాలు తెగిపోతాయనుకున్నానే ఆ క్షణంలో! అంత ఆనందం!!" అని మనస్సు జ్ఞాపకాల సుడిగుండంలో చిక్కుకు పోవడంతో కథ చెప్పడం ఆపేసింది విమల.

"తర్వాత ఏం జరిగిందో త్వరగా చెప్పవే! సస్పెన్స్ భరించలేకపోతున్నాను!" మనవరాలి భుజం మీదికి ఒరిగి అడిగింది సావిత్రమ్మ.

"తర్వాత సుకుమారమైన నా శరీరాన్ని అలవోకగా పైకెత్తి గిర్రున తిప్పి, నా మెడమీద గాఢంగా ముద్దుపెట్టుకున్నాడు. నల్లని ఒత్తయిన అతని మీసం చెక్కిలికి తగలగానే, నాలో రక్తం వరద గోదారిలా వురకలు వేసింది.

"తన ముక్కుతో నా ముక్కును రాపాడి, నా వక్షస్థలానికి తన ముఖాన్ని గట్టిగా అదిమిపట్టాడు.

"తర్వాత మంచంమీద పడుకోబెట్టి పాదాల నుంచి ఫాలభాగం దాకా ముద్దుల వర్షం కురిపించాడు. తర్వాత, తర్వాత... ఏం చేశాడో నా నోటితో చెప్పలేను అమ్మమ్మా!" సిగ్గుతో అమ్మమ్మ భుజం మీద వాలిపోయింది విమల.

రెండు నిముషాల్లో ముఖం తీస్తుందనుకున్న విమల ఐదు నిముషాలైనా అలాగే వుండిపోయింది. పైగా ఏడుస్తున్నట్లు ఆమె వీపులోంచి సన్నని ప్రకంపనలు!

"ఎందుకే ఏడుస్తున్నావ్? అంతటివాడు భర్తగా దొరికినందుకు సంతోషించాలిగాని?" కోపంగా మందలించింది సావిత్రమ్మ.

"అతను 'అంతటివాడు' అయినందుకే నేనేడుస్తున్నది అమ్మమ్మా!" వెక్కుతూ బదులిచ్చింది విమల.

"అంటే?" అర్థంకాక అడిగింది సావిత్రమ్మ.

"అతనిలో నాకు నచ్చిన ఒడుపూ, నిగ్రహమూ చూస్తుంటే, ఇది ఆయనకు ఫస్ట్ నైటేనా అని నా మనస్సు...!" అంది విమల.

"ఓసి అనుమానపిశాచమా!" ముక్కున వేలేసుకుంది అరవయ్యేళ్ల సావిత్రమ్మ.

■